: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

వాచస్పత్య ద్వారము
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ADIKAVI NANNAYA UNIVERSITY

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్


Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 | సంచిక : 3 | 16-10-2023 | పుటలు : 4



యాదేవీ సర్వ భూతేషు
విద్యా రూపేణ సంస్థితా!
నమస్తస్యై నమస్తస్యై
నమస్తస్యై నమోన్నమః!!

అందరికీ దసరా శుభాకాంక్షలు!!

\- నన్నయవాణి




వీసీ ఆచార్య కె.పద్మరాజును మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీప్రకాష్ విద్యాసంస్థల చైర్మన్ విజయ ప్రకాష్,ప్రిన్సిపాల్ డా. మూర్తి.

## మంచిమాట

నాయకత్వం వహించడం చాలా కష్టమైన పని. వారు దాసులకు దాసులై ఉండాలి. వేయి రకాల వ్యక్తిత్వాలను ఇముడ్చుకోగలగాలి. అసూయ, స్వార్థం మచ్చుకైనా ఉండకూడదు. అప్పుడే మీరు నాయకులు అవుతారు.

*It is a very difficult to take on the role of a leader. One must be a servent of servents, and must accommodate a thousand minds. There must not be a shade of jealousy or selfishness, and then you are a leader.*

\- స్వామి వివేకానంద



# 'నన్నయ'కు మూడు ఐ.ఎస్.ఓ. సర్టిఫికేట్స్

**12.10.23 (మీడియాసెల్)**

విద్యార్థులకు ఉన్నత విద్యలో శ్రేష్ఠతను మరియు నాణ్యతను అందించటానికి విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ తగిన వనరులను అందింస్తున్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి మూడు ఐ.ఎస్.ఓ. సర్టిఫికేట్స్ లభించాయని వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. గురువారం యూనివర్సిటీ ఈసీ హాల్ లో ఐ.ఎస్.ఓ. ఎగ్జిట్ సమావేశాన్ని ఐ.క్యూ.ఎ.సి. డైరెక్టర్ డా.వి.పెర్సిస్ సమన్వయం చేసారు. ఈ కార్యక్రమంలో హిమ్(HYM) ఇంటర్నేషనల్ సర్టిఫికెషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధిపతి ఆలపాటి శివయ్య వీసీ ఆచార్య కె.పద్మరాజు కు మూడు ఐ.ఎస్.ఓ సర్టిఫికెషన్స్ అందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఐ.ఎస్.ఓ. 50001:2018 అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ నిర్వహణ వ్యవస్థను అమలు చేసిన కారణంగా ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్, ఐ.ఎస్.ఓ. 14001:2015 అవసరాలకు అనుగుణంగా పర్యావరణ నిర్వహణ వ్యవస్థను అమలు చేసిన కారణముగా ఎన్విరాన్మెంటల్ మేనేజ్మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్, ఐ.ఎస్.ఓ. 22325:2020 అవసరాలకు అనుగుణంగా జెండర్ సెన్సిటైజేషన్ ఆడిట్లు అమలు చేసిన కారణముగా జెండర్ సెన్సిటైజేషన్ ఆడిట్ సర్టిఫికేషన్స్



లభించడం అభినందనీయమన్నారు. ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్ సంస్థలకు తమ శక్తి వినియోగాన్ని సమర్ధవంతంగా నిర్వహించడానికి ఎనర్జీ మేనేజ్ మరియు వారి కార్బన్ పుట్ ప్రింట్స్ తగ్గించుకోవడానికి సహాయపడుతుందన్నారు. ఎన్విరాన్మెంటల్ మేనేజ్మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్ సంస్థలకు తమ పర్యావరణ ప్రభావాన్ని సమర్ధవంతంగా నిర్వహించడానికి మరియు వారి పర్యావరణ పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుందన్నారు. జెండర్ సెన్సిటైజేషన్ ఆడిట్ సర్టిఫికేషన్ సమస్యలను గుర్తించడం మరియు పరిష్కరించడం ద్వారా మహిళలకు సురక్షితమైన మరియు సమగ్ర వాతావరణాన్ని సృష్టించడానికి సంస్థలకు సహాయపడుతుందని తెలియజేసారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఐ.ఎస్.ఓ 50001:2018, 14001:2015, 22325:2020 లు లభించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.క్యూ.ఎ.సి. డైరెక్టర్ డా.వి.పెర్సిస్, ఫ్యాకల్టీ అసోసియేట్ డా. ఎస్ మురళీ మోహన్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ తెలుగు మహాసభలకు సహకరించండి

## వీసీ ఆచార్య పద్మరాజును కోరిన గజల్ శ్రీనివాస్

**10.10.23 (మీడియాసెల్)**

రాజరాజ నరేంద్రుని పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాల నీరాజనంగా ఆంధ్ర సారస్వత పరిషత్ మరియు చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు 2024 జనవరి 5,6,7 తేదీలలో గైట్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని, దీనికి పూర్తి సహాయ సహకారాలను అందించాలని నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజును డా.గజల్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం యూనివర్సిటీ వీసీ కార్యాలయంలో వీసీ పద్మరాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్ అంతర్జాతీయ తెలుగు మహాసభల ఆహ్వాన పత్రాన్ని అందించారు. డా.గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ తెలుగు మహాసభలు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల అయిన గైట్ కాలేజ్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని విశ్వవిద్యాలయం తరపున హాజరై విజయవంతం చేయాలని ఆహ్వానించారు. కేంద్ర, రాష్ట్రాల నుండి ప్రముఖ నాయకులు, ఉన్నతాధికారులు అంతర్జాతీయ తెలుగు మహాసభలకు హాజరవుతారని తెలియజేసారు. తెలుగు భాషాభివృద్ధిలో భాగంగా విశ్వవిద్యాలయం పూర్తి సహాయ సహకారాలను అందించాలని కోరారు.ముఖ్యంగా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, ఇతర విభాగాల సహకారం అవసరమవుతుందన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే



వీసీ పద్మరాజుకు ఆహ్వాన పత్రం అందిస్తున్న గజల్ శ్రీనివాస్

విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దీనికి సహకరిస్తూ జయప్రదం చేయాలని కోరారు. వీసీ ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం తరపున సహాయసహకారాలను అందిస్తామని తెలియజేసారు. తెలుగు భాషాభివృద్ధికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ముందుంటుందని, నన్నయ మహాభారతం, రాజరాజ నరేంద్రుని పట్టాభిషేక మహోత్సవాలను విశ్వవిద్యాలయంలో విజయవంతంగా నిర్వహించామని అన్నారు. తెలుగుభాషా దినోత్సవాలు, జానపద దినోత్సవం, తెలుగు సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలియజేసారు. నూతన విద్యావిధానం మాతృభాషకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉపన్యాసాన్ని ప్రస్తావించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ అంతర్జాతీయ తెలుగు మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, ఆంధ్ర సారస్వత పరిషత్ తరపున గురుసహస్రావధాని డా.కడిమెళ్ళ వరప్రసాద్ సాహిత్యవేత్త చక్రావధానుల రెడ్డప్పధవేజీ,డా. ఎస్ ఆర్ ఎస్ కొల్లూరి, బాబుశ్రీ మరియు చైతన్య విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంపాదకీయం



## శక్తిరూపేణ సంస్థితా!

మాతృ రూపేణ సంస్థితా..... అని సంస్కృతంలోనో, అమ్మలగన్నయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ చాలా పెద్దమ్మ.... అని భాగవతంలో పోతన గారు తెలుగులోనో స్తుతించినా జగన్మాత గొప్పదనాన్ని జగత్తుకు వివరించడానికే కదా!

అమ్మకు ప్రతిరూపమైన జగన్మాతను తొమ్మిది రోజులపాటు కొలిచేవే శరన్నవరాత్రులు. కాంక్ష, జ్ఞానం,క్రియ ఈ మూడు త్రిశక్తులు. సాధించాలనే కోరిక, దానికి సంబంధించిన పరిజ్ఞానం, కార్యాచరణ ఈ మూడు సమకూరితేనే ఏదైనా సాధ్యమయ్యేది. ఈ లోకంలో పనులన్నీ ఈ మూడింటి వల్లనే పూర్తయ్యేది. అదే విజయం.

మహిషాసురుడైన రాక్షసుణ్ణి జగన్మాత సంహరించడంతో కలిగిన వెలుగే దసరా. అదొక ఎడతెగని యుద్ధం. ఆ యుద్ధంలో మనిషిలోని అరిషడ్వర్గమనే రాక్షసాంశను సంహరించాలి. అందుకు భక్తి, జ్ఞాన,యోగ శక్తుల కలయిక అయిన త్రిశూలాన్ని ఉపయోగించాలి. నిరంతరం మనిషిని శాసించే అరిషడ్వర్గాన్ని జయించటానికి నిజంగా ఎంతో సాధన అవసరం. ఆ సాధనలో భాగంగా కల్మషం లేకుండా నిత్య నూతనమైన ఆలోచనలతో జీవితాల నిండా వెలుగుని నింపుకోవటమే విజయదశమి.

"అవిద్యానామంతస్తిమిర ద్వీపనగరీ..." అజ్ఞానం అనే చీకట్లను తరిమి వెలుగులు నింపే చింతామణివి తల్లీ నీవు... అని జగద్గురు శంకరులు సౌందర్యలహరిలో స్తుతించారు.

ఏది ప్రారంభించాలన్నా విజయదశమిని శుభ ముహూర్తంగా ఎంచుకోవటం తెలుగువారి ఆచారం. ఇదే సమయంలో తెలంగాణలో బతుకమ్మని ఆటపాటలతో కొలుస్తారు. పండుగలు, పర్వదినాలు మూఢనమ్మకాలు కావు. అడవిదారి లాంటి జీవితంలో పూలదారిని పరిచయం చేయటానికే ఇవన్నీ పుట్టుకొచ్చాయి. జీవితాన్ని ఆనందమయం చేయటానికే ఇవన్నీ. ప్రకృతిలో ఉండే విలక్షణమైన దశలు మానవ జీవితానికి పరిచయం చేసి ఆత్మస్థైర్యంతో ముందుకు నడిపించటానికి మన సంప్రదాయాలు విశేషమైన దోహదం చేస్తాయి. అందులో భాగమే దసరా. సెలవులిస్తారు కాబట్టి అదొక సరదా. విజయోస్తు!

## నన్నయకు శ్యామ్ ఇన్స్టిట్యూట్ ఎండోమెంట్ ప్రైజ్



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ కాకినాడకు "శ్రీ గుంటూరు తణుకులు & శ్రీమతి అచ్చెమ్మ మెమోరియల్ (శ్యామ్ ఇన్స్టిట్యూట్, కాకినాడ) ఎండోమెంట్ ప్రైజ్ ను శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత జి.తణుకులు అందజేసారు. యూనివర్సిటీ వీసీ కార్యాలయంలో వీసీ ఆచార్య కె.పద్మరాజును కలిసిన శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత జి.తణుకులు లక్ష రూపాయల ఎండోమెంట్ ప్రైజ్ చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కాకినాడలోని ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ పూర్వ విద్యార్థి జి.తుణుకులు(శ్యామ్) లక్ష రూపాయల ఎండోమెంట్ ప్రైజ్ ను అందించారని తెలిపారు. దీని నుండి వచ్చిన వడ్డీని ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ లోని ఎం.సి.ఎ మొదటి సంవత్సరంలో ప్రతిభ కనపరచిన విద్యార్థికి ప్రతి సంవత్సరం బహుమతిగా ప్రదానం చేస్తామని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఇటువంటి ఎండోమెంట్ ప్రైజ్ లను అందించడానికి గోదావరి జిల్లాల్లోని దాతలు ముందుకు రావాలని తెలిపారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత జి.తణుకులు విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని వీసీ ప్రశంసించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ ఎండోమెంట్ ప్రైజ్ ను అందించిన శ్యామ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఐ.దోసగిరిరావు, కాకినాడ క్యాంపస్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. ప్రశాంతిశ్రీ, డా.ఎం.కమలకుమారి, డా.శ్రీరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫిజిక్స్‌లో సౌజన్యకు డాక్టరేట్

'గ్యాస్ హైడ్రేట్ ఫార్మేషన్ అండర్ సిములేటెడ్ నేచరల్ కండిషన్స్ ఫర్ సస్టైనబుల్ గ్యాస్ స్టోరేజ్' అనే అంశంపై ఫిజిక్స్ లో కె.సౌజన్య పిహెచ్‌డి చేసారు. యూనివర్సిటీలో పిహెచ్‌డి అధికారిక ప్రకటన పత్రాన్ని వీసీ ఆచార్య కె.పద్మరాజు చేతుల మీదుగా అందుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో కె సౌజన్య పిహెచ్.డి పూర్తి చేసారని అన్నారు. దీనికి సంబంధించిన పరిశోధన వర్క్ ను నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (ఎన్‌జిఆర్ఐ), హైదరాబాద్ లో నిర్వహించారని తెలిపారు. ఎన్‌జిఆర్ఐ చీఫ్ సైంటిస్ట్ డా. పి.ఎస్.ఆర్.ప్రసాద్ ఇంటర్నల్ గైడ్ గా, నన్నయ యూనివర్సిటీ అధ్యాపకులు డా.కె.వి.స్వామి ఎక్స్‌టర్నల్ గైడ్ గా వ్యవహరించారని చెప్పారు. తన పరిశోధనల ద్వారా గ్యాస్ హైడ్రేట్లు భవిష్యత్తులో శక్తికి మూలమని, మీథేన్ హైడ్రేట్ల అపారమైన రిజర్వాయర్లు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తాయని, భారతదేశం రెండవ అతిపెద్ద హైడ్రేట్ రిజర్వాయర్లను కలిగి ఉందని, వీటిని సరిగ్గా వినియోగించుకుంటే మరో 200 ఏళ్లపాటు ప్రపంచ ఇంధన అవసరాలకు ఇవి ఉపయోగపడతాయనే విషయాలను ప్రస్తావించారని తెలియజేసారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, అధికారులు, అధ్యాపకులు పిహెచ్.డి అందుకున్న సౌజన్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, గైడ్స్ డా.పిఎస్ ఆర్ ప్రసాద్, డా. కెవి. స్వామి పాల్గొన్నారు.



పిహెచ్‌డి అధికారిక ప్రకటన పత్రాన్ని అందిస్తున్న వీసీ పద్మరాజు

## నన్నయ విద్యార్థులు గొప్ప ఇంజనీర్లుగా ఎదగాలి




సమావేశంలో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్

**11.10.23 (మీడియాసెల్)**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులు గొప్ప ఇంజనీర్లుగాఎదగాలని రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్ అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నూతనంగా ఇంజనీరింగ్ లో ప్రవేశం పొందిన విద్యార్థులకు దీక్షారంభ్ పేరుతో ఇండక్షన్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. బుధవారం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ లో మొదటి సంవత్సరం విద్యార్థులుగా చేరిన అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. ఇంజనీరింగ్ విద్యలో ముప్పైఏళ్ల అపార అనుభవం కలిగిన విద్యావేత్త వీసీ ఆచార్య కె.పద్మరాజు సారథ్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు చక్కని అవకాశాలు లభిస్తాయన్నారు. విద్యార్థులు ఉద్యోగులుగా మాత్రమే కాకుండా గొప్ప ఇంజనీర్లుగా పారిశ్రామికవేత్తలుగా ఆకాంక్షించారు. నాలుగు సంవత్సరాలు విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తూ ఇంజనీరింగ్ ల్యాబ్స్,లైబ్రరీ, ఎన్.ఎస్.ఎస్,స్పోర్ట్స్ వంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ర్యాగింగ్ రహిత విశ్వవిద్యాలయంగా చక్కని వాతావరణంలో ఉందని విద్యార్థులు దీనిని కొనసాగించాలని తెలిపారు. తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను, ఆశయాలను నెరవేర్చే విధంగా విద్యార్థులు కృషి చేసి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎ.ఐ.సి.టి.ఈ గుర్తింపు పొందిన నాణ్యమైన ఇంజనీరింగ్ కోర్సులను అందిస్తుందని విద్యార్థులంతా వాటిని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. మూడు రోజులపాటు జరిగే ఇండక్షన్ ప్రోగ్రామ్ లో చివరి రోజు రాజమహేంద్రవరంలోని వివిధ ప్రాంతాలను పర్యటించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. తరువాత ఆచార్య కె.వి.రావు, ఆచార్య ఎస్. వి.ఎల్.నరసింహం, ఆచార్య పి. సురేష్ వర్మ, డా.వి.పెర్సిస్,డా. తలారి వాసు విద్యార్థులను ఉద్దేశించి వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డా. పి వెంకటేశ్వరరావు, విభాగాధిపతులు డా.బి.కెజియా రాణి,బి.సుధాకిరణ్, జె. హనుమంతు, సి.శ్రీవర్మ, బి.లక్ష్మి, డా.జి.కీర్తిమరిటా, ఎం. బాలకృష్ణ, డా.జి.వెంకట్రావు ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నన్నయ అభివృద్ధికి న్యూయోమ్ సంస్థ సహకారం



ఆదికవి నన్నయ యూనివర్సిటీలోని రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ లాబొరేటరీని స్థాపించి అధ్యాపకులకు, విద్యార్థులకు శిక్షణను అందించే విధంగా న్యూయోమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చర్చించామని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. న్యూయోమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ తో వర్చువల్ విధానంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.బి.జగన్మోహన్ రెడ్డి విశ్వవిద్యాలయ అధికారులు మరియు న్యూయోమ్ సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ డా.రజనీకాంత్ వంగల హాజరై ల్యాబ్స్, సాంకేతిక అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు వంటి అంశాలపై చర్చించారు. సన్నాహక సమావేశ అనంతరం వీసీ ఆచార్య కె.పద్మరాజు వివరాలను తెలియజేసారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఆధునిక సాంకేతికతలతో నిపుణులతో శిక్షణ,వ్యవసాయ సంబంధిత సాంకేతికతలపై శిక్షణ, ఉద్యోగకల్పన కోసం వ్యవస్థాపకతని ప్రారంభించడం మరియు ల్యాబ్స్ ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలకు న్యూయోమ్ *(Neuome)* టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ముందుకు వచ్చారని అన్నారు. గోదావరి వాసి, సంస్థ సీఈఓ డా.రజనీకాంత్ వంగల ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. బయోసైన్స్ లోకి ప్రవేశించే యువకులలో తార్కిక ఆలోచనను అభివృద్ధి చేయడం, అనువర్తిత పరిశోధన మరియు ఆవిష్కరణల కోసం వారిని ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందన్నారు. మెరుగైన సమాజం ఏర్పాటుకు సైన్స్ లో సరికొత్త ఆవిష్కరణలను ప్రజలకు అనుసంధానం చేయాలని, ఆ దిశగా న్యూయోమ్ రజనీకాంత్ ఆంకాక్షిస్తున్నారని తెలిపారు. నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన న్యూయోమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# తైవాన్ యూనివర్సిటీతో నన్నయ ఎంఓయూ

**10.10.23 (మీడియాసెల్)**



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, తైవాన్ దేశానికి చెందిన నేషనల్ ఫార్మోసా యూనివర్సిటీతో మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ (ఎంఓయూ) కుదుర్చుకుంది. మంగళవారం యూనివర్సిటీ ఈసీ హాల్ లో ఎంఓయూ కు సంబంధించిన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, తైవాన్ విశ్వవిద్యాలయ ప్రతినిధి నవీన్ లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి ఎంఓయూను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధన, సమకాలిన అంశాలు, ఫ్యాకల్టీ నైపుణ్యాభివృద్ధి, విద్యార్థులకు ఉపాధికి అవసరమయ్యే నైపుణ్యాలు అందించేందుకు తైవాన్ విశ్వవిద్యాలయంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. అనంతరం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులు నవీన్ ఎంఓయూ ద్వారా విద్యార్థులకు, అధ్యాపకులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.బి.జగన్మోహనరెడ్డి, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో నిష్ణాతులైన అధ్యాపకులు



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతిగా డా.డి.కళ్యాణి, ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ గా ఆచార్య పి.రామకృష్ణ లను నియమిస్తూ వీసీ ఆచార్య కె.పద్మరాజు ఉత్తర్వులు జారీచేసారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ సెంట్రల్ ఫుడ్ టెక్నాలాజికల్ రిసర్చ్ ఇన్సిట్యూట్ మైసూరు వారి భాగస్వామ్యంతో ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సుకు విశేష స్పందన వస్తుందన్నారు. ఈ కోర్సుకు జూవాలజీ సహాచార్యులు డా.డి.కళ్యాణి ని విభాగాధిపతిగా నియమించామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌లో 42 సంవత్సరాల అనుభవం ఉన్న ప్రొఫెసర్ పి. రామకృష్ణ ను కోర్సుకు ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ గా నియమించామన్నారు. ఈయన సి.ఎఫ్.టి.ఆర్.ఐ లో 15 సంవత్సరాలు, టాటా టీలో 16 సంవత్సరాలు పని చేసారని, పదవీ విరమణ తర్వాత జె.ఎన్.టి.యు.కె. / ఎ. స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీని స్థాపించడానికి మరియు ఎం.టెక్, బి.టెక్ కోర్సులను ప్రారంభించడానికి సహాయం చేసారని తెలిపారు. సి.ఎఫ్.టి.ఆర్.ఐ నుండి క్రియాశీల సహకారం మరియు ప్రొఫెసర్ పి. రామకృష్ణ మార్గదర్శకత్వంతో అత్యుత్తమ ప్రమాణాలతో కోర్సు అభివృద్ధి చెందుతుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల డా.డి.కళ్యాణి, ఆచార్య పి.రామకృష్ణ ను అభినందించారు.

# ఒక్క విజేత

## పుస్తకం


విజేత కావాలంటే పరిగెత్తాలి. ఆటలోనైనా, జీవితంలోనైనా. ఆ పరుగులో అలుపు ఉండకూడదు. అధైర్యం ఉండకూడదు. అలసత్వం ఉండకూడదు. అప్పుడే మనిషి విజేతగా రూపుదిద్దుకుంటాడు. ఒక మనిషి విజేతగా నిలబడాలంటే ఇంత నిబద్ధత అవసరం. అదే పదిమంది విజేతలను చేయాలంటే, వెయ్యి మంది విజేతలను చేయాలంటే, పదివేల మందిని విజేతలుగా మార్చాలంటే ఒక తపస్సు లాంటి శ్రమ కావాలి. యజ్ఞం లాంటి మేధస్సు కావాలి. ఎంతో మంది జీవితాలను ప్రపంచానికి పరిచయం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్న దార్శనికుడు గుంటూరు శ్యామ్.

శ్యామ్ ఇనిస్టిట్యూట్ ద్వారా చాలామందికి సుపరిచితుడైన సుపరిచితుడాయన. నిజాయితీగల పోలీస్ వ్యవస్థ ఉండాలనే ఉద్దేశంతో మంచి పోలీసు అధికారులను సమాజానికి అందించాలని సంకల్పంతో పోటీ పరీక్షల కేంద్రాన్ని స్థాపించి 23 సంవత్సరాల కాలంలో 15 వేల మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చేలా చేసింది శ్యామ్ ఇనిస్టిట్యూట్.

ఆయన కాకినాడ దగ్గర పెదపూడి మండలంలో “పైన” అనే ఒక పల్లెటూరు నుంచి శ్యామ్ ఇన్స్టిట్యూట్ దాకా ఎదిగారు. తను తన భార్య ఉద్యోగాలకు రాజీనామా చేసి సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఇన్స్టిట్యూట్ నిర్వహిస్తున్నారు.

తన ప్రస్థానానికి మూలమైన పైన గ్రామంలో తాతయ్య నాన్నమ్మల తో ఉన్న అనుబంధం దృష్ట్యా వాళ్ళ సొంతూరికి వెళ్ళినప్పుడు అక్కడ మంచినీళ్లు తాగిన సందర్భంలో కలుషితమైన ఆ నీటిని చూసి ఆ గ్రామానికి ఒక మినరల్ వాటర్ ప్లాంట్ పది లక్షల వ్యయంతో నిర్మించారు. తన గ్రామం నుంచి ఎవరైనా కాకినాడ వైద్యం కోసం వస్తే ఆసుపత్రిలో చూపించి మందులు కొనిస్తారు. ఇప్పుడు ఆ ఊరి జనానికి శ్యామ్ ఒక నమ్మకం! ఇప్పటివరకు తన గ్రామంలో 13 మంది యువతకు పోలీసు ఉద్యోగాలు తెచ్చి పెట్టిన ఘనత శ్యామకు దక్కుతుంది.

తను పుట్టి పెరిగిన ఊరికి అనేక సేవలందించిన శ్యామ్ కి తను పుట్టిన నేలపై ఉన్న ప్రేమ ఎంతో,తాను చదివిన విద్యాసంస్థలపై పట్ల కూడా అంతే గౌరవం. తాను ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఎం.ఎస్.ఎన్ పి.జి సెంటర్ కాకినాడలో పూర్తి చేశారు. తను చదువుకున్న ఆ పీజీ సెంటర్లో విద్యార్థుల్లో ప్రతిభగల వారికి ప్రతిఏటా క్యాష్ ప్రైస్ ఇవ్వడానికి ఒక లక్ష ఎండోమెంట్ నిధిని ఏర్పాటు చేశారు కూడా. పుస్తకాన్ని నమ్ముకున్న శ్యామ్ ఇవాళ విద్యార్థులకు ఒక నమ్మకం. శ్యామ్ జీవితం విద్యార్థులకు ఒక స్ఫూర్తి. సమాజానికి ఆయన మరిన్ని సేవలు అందించాలని ఆశిద్దాం. స్ఫూర్తివంతమైన ఆయన జీవితాన్ని ఒక విజేత పుస్తకంగా కమ్మ ఉమా చాలా అందంగా మలిచారు. ప్రేరణాత్మకమైన ఇటువంటి పుస్తకాలు అప్పుడప్పుడు విద్యార్థులు తప్పనిసరిగా చదవాలి.




**ఒక్క విజేత**

**రచన: కమ్మ ఉమా**

**9989604818**

**సమీక్ష: డా.బిక్కని బాలకృష్ణ**
**రాజనీతిశాస్త్ర విభాగం, నన్నయ విశ్వవిద్యాలయం.**

# ఆచార్య కె.వి.రావును అభినందించిన వీసీ పద్మరాజు



అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ నిర్వహించిన అతిపెద్ద ఎగ్జిబిషన్ మరియు కాన్ఫరెన్స్ కు హాజరైన ఆదికవి నన్నయ యూనివర్శిటీలో గౌరవ ఆచార్యులు ప్రొఫెసర్ కె.వి. రావును వీసీ ఆచార్య కె పద్మరాజు అభినందించారు. ఆచార్య కె.వి రావు సదస్సులో 'ఎక్స్ప్లోరింగ్ ది పొటెన్షియల్ ఆఫ్ హైడ్రోజన్ ట్రాన్స్ఫర్మేషన్ ఇన్ ఎక్సిస్టింగ్ గ్యాస్ పైప్ లైన్స్ ఇన్ ది కాన్ఫరెన్స్' అనే అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారని తెలిపారు. అక్టోబరు 2 వ తేదీ నుండి 5వ తేదీ వరకు అబుదాబి, యు.ఎ.ఇలో జరిగిన అబుదాబి ఇంటర్నేషనల్ పెట్రోలియం ఎగ్జిబిషన్ అండ్ కాన్ఫరెన్స్ (అడిపెక్)కి హాజరయ్యారని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్, డీకార్బనైజేషన్ ఎట్ స్కేల్, సస్టైనబుల్ మ్యానుఫ్యాక్చరింగ్ మరియు ఇండస్ట్రియలైజేషన్ డైవర్సిటీ ఈక్విటీ అండ్ ఇన్క్లూజన్ (డిఈఐ) మరియు భవిష్యత్ నాయకుల అభివృద్ధి వంటి అనేక అంశాలపై దీనిలో చర్చించారని తెలిపారు. ఈ సంవత్సరం ప్రపంచంలోని వివిధ దేశాల నుండి పెట్రోలియం మరియు సహజ వాయువు పరిశ్రమకు సంబంధించిన సుమారు 2500 స్టాల్స్‌తో, ప్రతిరోజూ సుమారు 50,000 మంది నిపుణులు హాజరయ్యే విధంగా కాన్ఫరెన్స్ జరిగిందని కెవి.రావు తెలిపారు.

# అబ్దుల్ కలాం జయంతి



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు హాజరై అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఎంటెక్ ప్రాజెక్టు వర్క్ చేస్తున్న సమయంలో డిఫెన్స్ క్వార్టర్స్ హైదరాబాదులో అబ్దుల్ కలాంను తరచూ చూసేవారమని అన్నారు. భారత 11 వ రాష్ట్రపతిగా, క్షిపణి శాస్త్రవేత్తగా దేశం కోసం అబ్దుల్ కలాం చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజహితంగా ముందుకు సాగాలని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో తనదైన ముద్ర వేసుకుని మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరు గడించారన్నారు. ఎదుటివారి ఆనందాన్ని చూసి ఆయన ఆనందపడే వారిని, శ్రేయస్సు కోసం నిత్యం కృషి చేసే వారిని చెప్పారు. అంతరిక్ష శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా అత్యున్నత పదవులు అలంకరించినప్పటికీ నిరాడంబర జీవితాన్ని కొనసాగించి రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్ అబ్దుల్ కలాం జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గూడెం ఫిజిక్స్ విభాగాన్ని అభినందించిన వీసీ పద్మరాజు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ ఫిజిక్స్ విద్యార్థులను, అధ్యాపకులను వీసీ ఆచార్య కె.పద్మరాజు అభినందించారు. ఇటీవల తాడేపల్లిగూడెంలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన " నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఫ్రాంటియర్స్ అఫ్ ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఇన్ స్మార్ట్ మెటీరియల్స్ ఫర్ టెక్నలాజికల్ అప్లికేషన్స్-2023" రెండురోజుల కాన్ఫరెన్స్ నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం భౌతికశాస్త్ర విభాగ ఎం.ఎస్సీ విద్యార్థులు ప్రెజెంటేషన్ లో మొదటి బహుమతి సాధించారు. భౌతిక శాస్త్ర విభాగ కోర్స్ కోఆర్డినేటర్ డా.కె. ఎఫ్రాయిము బాబు గైడెన్స్ తో " స్ట్రక్చరల్, ఎలక్ట్రానిక్, ఎలాస్టిక్ అండ్ ఆప్టికల్ ప్రాపర్టీస్ అఫ్ సం క్యూబిక్ పేరోస్కైట్ మెటీరియల్స్ " అనే అంశ్యం పై విద్యార్థులు కాన్ఫరెన్స్ లో ప్రెసెంటేషన్ చేసి మొదటి బహుమతి ని సాధించారు. భౌతిక శాస్త్ర విభాగ అధ్యాపకులు డా.కె.వి.ఎస్.ఎన్.రాజు, జి.సత్యనారాయణ, డా.పి.వి. ప్రసాద్ విద్యార్థులకు శిక్షణ అందించారు. మొదటి బహుమతి గెలిచిన విద్యార్థులను, వారికీ శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. అశోక్ అభినందించారు. మొదటి బహుమతి ద్వారా గెలిచిన కాష్ ప్రైజ్ మనీ తో ఎం.స్సీ ఫిజిక్స్ విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ ఆర్.డి.రత్నరాజు రాసిన "ఫౌండేషన్స్ అఫ్ క్వాంటమ్ మెకానిక్స్" అనే 15 పుస్తకాలను యూనివర్సిటీ లైబ్రరీ కి బహుకరించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ కె.పద్మరాజు విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మేరీ మాటి మేరా దేశ్ ప్రోగ్రామ్








ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం మరియు కాకినాడ ఎంఎస్ఎన్ క్యాంపస్ లలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజమహేంద్రవరం ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు, ప్రోగ్రాం అధికారులు డా. ఎల్. ముత్యాల నాయుడు, డా.ఎస్.రాజ్యలక్ష్మి, డా. పి.రాజశేఖర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. కాకినాడ క్యాంపస్ లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం.శ్రీదేవి, క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.ప్రశాంతిశ్రీ మరియు వాలంటీర్లు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. నరేంద్ర మోడీ ఆజ్ఞ మేరకు ఆజాదిక అమృత మహోత్సవ్ లో భాగంగా మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. యుద్ధంలో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా దేశ రక్షణలో పాల్గొన్న సైనికులను స్మరించుకుంటూ ఢిల్లీలోని అమృత వాటిక అనే ప్రదేశంలో, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే నినాదంతో దాదాపు 7500 పైన వివిధ ప్రాంతాల నుండి సేకరించిన మట్టిని ఒక మహా కలశంగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. తద్వారా మన భారతదేశంలోని ఔన్నత్యాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని వారు సేకరించిన మట్టిని కలశానికి జతచేశారు.

# రోటరీ ప్రతిభ పోటీలలో నన్నయ విద్యార్థికి మొదటి బహుమతి

**09.10.23 (మీడియాసెల్)**





రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం వారు నిర్వహించిన ప్రతిభ పోటీలలో నన్నయ విద్యా కళాశాల విద్యార్థి వై.కల్పన కు ప్రథమ బహుమతి లభించింది. దీనికి సంబంధించి సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు విద్యార్థి వై.కల్పన ను అభినందించిన వివరాలు తెలియజేసారు. సెప్టెంబర్ 8వ తేదీన రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం వారు నిర్వహించిన ప్రతిభ పోటీలలో కల్పన వ్యాస రచన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. పట్టపగలు వెంకట్రావు,సుంకర కవికుమార్, తోట సుబ్బారావు చేతుల మీదుగా బహుమతి అందుకున్నారని అభినందించారు. కోర్సు కోఆర్డినేటర్ డా.వి.రామకృష్ణ, డా.ఎం.గోపాలకృష్ణ, డా.ఆర్.సాంబశివరావు విద్యార్థిని అభినందించారు.

# రోటరీ ప్రతిభ పోటీలలో నన్నయ విద్యార్థుల ప్రతిభ



రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో నన్నయ విద్యాకళాశాల విద్యార్థి వై.కల్పన ప్రథమ బహుమతి లభించింది. అలాగే యూనివర్సిటీలోని డిప్లమా ఇన్ కూచిపూడి విద్యార్థి టి.వై.ఎల్.గాయత్రి చక్కని నృత్య ప్రదర్శనచేసి ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు విద్యార్థి వై.కల్పన ను,కూచిపూడి డిప్లమా కోర్స్ కోఆర్డినేటర్ రాజరాజేశ్వరిదేవిని,నృత్య పోటీలలో ప్రతిభకనపరచిన గాయత్రిని అభినందించారు. సెప్టెంబర్ 8వ తేదీన రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం నిర్వహించిన ప్రతిభ పోటీలు జరిగాయని తెలిపారు. పట్టపగలు వెంకట్రావు, సుంకర కవికుమార్, తోట సుబ్బారావు చేతుల మీదుగా బహుమతి అందుకున్నారని అభినందించారు. కోర్సు కోఆర్డినేటర్ డా.వి.రామకృష్ణ, డా.ఎం.గోపాలకృష్ణ, డా.ఆర్.సాంబశివరావు విద్యార్థులను అభినందించారు.

# గూడెం హాస్టల్ మెస్‌ను ప్రారంభించిన వీసీ



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ లో ఇటీవల కొత్తగ ప్రారంభించబడిన ఉమెన్స్ హాస్టల్ మెస్ ను వీసీ ఆచార్య కె.పద్మరాజు ప్రారంభించారు. హాస్టల్ విద్యార్థులతో వీసీ పద్మరాజు మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్న వనరులను ఉపయోగించుకుంటూ చదువుపై దృష్టి సారించాలని వీసీ తెలియజేసారు. మెస్ ను ప్రారంభించి మౌలిక సదుపాయాలు మహిళా విద్యార్థులకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందించమని అలానే రుచికరమైన భోజనం అందుబాటులో ఉండేలా జాగత్తలు తీసుకోమని ప్రిన్సిపాల్ ఆచార్య టి అశోక్ కి తెలియజేసారు. అత్యాధునిక వంటగది పరికరాలు, విశాలమైన భోజన ప్రాంతం మరియు విద్యార్థుల ఆహార ప్రాధాన్యతలకు అనుగుణంగా మెస్ ను అందుబాటులోనికి తీసుకువచ్చామన్నారు. విద్యార్థులతో కలిసి వీసీ పద్మరాజు, అధ్యాపకులు మెస్ లో టిఫిన్ చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకినాడ క్యాంపస్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా ప్రశాంతిశ్రీ



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా ఆచార్య ఎస్.ప్రశాంతిశ్రీ నియమితులయ్యారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ కి చెందిన ప్రొఫెసర్ ఎస్ . ప్రశాంతిశ్రీ ప్రిన్సిపాల్ గా నియమితులైన సందర్భంగా అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు, ప్రిన్సిపాల్ గా అవకాశాన్ని కల్పించిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె. పద్మరాజుకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే విదేశీయానంనకు సంసిద్ధం అయిన డా.ఎం.కమలకుమారికి ప్రిన్సిపల్ మరియు క్యాంపస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# సైన్స్ కాలేజ్ స్వఛ్ఛత ఫ్రీడమ్ వాక్




ఆదికవి నన్నయ యూనివర్సిటి కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛత ఫ్రీడమ్ వాక్ ఫర్ 3 కిలోమీటర్స్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు, ఫిట్ ఇండియ యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ డా.ఎం.వి.ఎస్.ఎస్.ఎన్.మూర్తి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా.ఎస్.రాజ్యలక్ష్మి డా.ఎల్.ముత్యాలునాయుడు, పీడీ సత్యనారాయణ, డా.డి.అప్పలరాజు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.